# రాష్ట్ర సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- 200 యూనిట్ లోపు ప్రజలకు ఉచిత విద్యుత్
- రూ 500కే గ్యాస్ సిలిండర్
- మండలంలో పలు గ్రామాల్లో లింకు రహదారులకు బిటి రోడ్లకు శంకుస్థాపన చేసిన భట్టి



7




ప్రజాజ్యోతి
ఖమ్మం
శనివారం 2-3-2024 పేజీలు : 6

## మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే

# ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మం ప్రతినిధి మార్చి 1 ప్రజా జ్యోతి**

మధిర నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి అన్ని చర్యలు చేపట్టనున్నట్లు, రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మధిరను తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం ఉపముఖ్యమంత్రి ముదిగొండ మండలంలో పర్యటించి, పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. ముదిగొండ మండలం సీతారాంపురం గ్రామం వద్ద కట్టకూర్ నుండి సీతారాంపురం వరకు రూ. 2.20 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, మేడేపల్లి గ్రామం వద్ద గోకినపల్లి నుండి మేడేపల్లి వరకు రూ. 3.75 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంఖుస్థాపన, గోకినేపల్లి గ్రామం వద్ద కట్టకూర్ నుండి గోకినేపల్లి వరకు రూ. 5.30 కోట్లతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, గోకినేపల్లి గ్రామంలో ముదిగొండ మండలానికి సంబంధించిన 58 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ ఉపముఖ్యమంత్రి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యం వచ్చినట్లు, ప్రజలకు మంచి పాలన చేసి, పూర్తి స్థాయిలో న్యాయం చేస్తామని అన్నారు. శంఖుస్థాపన చేసిన రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. నాణ్యతపరంగా రాజీకి ప్రసక్తే లేదని, గ్రామస్థులు పనుల పరిశీలన చేయాలని, అధికారులు పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో 6 గ్యారంటీల అమలుకు మాట ఇచ్చినట్లు, ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి తీరుతామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు హామీలు అమలు చేశామని, టీఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద రూ. 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి అమలుకు స్వీకారం చుట్టామన్నారు. అంగన్వాడీ ఆయా, ఆశా, మధ్యాహ్న భోజనం కార్మికులకు కొన్ని నెలలుగా వేతనాలు లేవని, ఇకనుండి ప్రతినెలా వేతనం అందించనున్నట్లు ఆయన అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు గత 10 సంవత్సరాలుగా వడ్డీ లేని రుణాలు లేవని, ప్రభుత్వం ఏర్పడిన డిసంబర్ 7 నుండే వడ్డీ లేని రుణాలు అందజేయుటకు చర్యలు తీసుకుంటామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా నిలద్రొక్కుకుంటారని, దీంతో,,,

మిగతా 3లో...

## ఖమ్మం మిర్చి మార్కెట్‌లో

# రైతుల ఆందోళన

### నిలిచిన కొనుగోళ్లు



**ఖమ్మం గాంధీచౌక్ మార్చ్ 1 ప్రజాజ్యోతి**

ఖమ్మంలో వ్యాపారులు మిర్చి ధరలు తగ్గించారని ఖమ్మం మార్కెట్‌లో అన్నదాతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. జెండా పాట కంటే తక్కువకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. మార్కెట్ ప్రధాన గేటు ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వెంటనే అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు...

మిగతా 3లో...

## మార్కెటింగ్ డైరెక్టర్ తో సమీక్ష నిర్వహించిన

# మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రతినిధి మార్చి 1 ప్రజా జ్యోతి**

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీలో జరిగిన రైతుల ధర్నా గురించి తెలుసుకొని సచివాలయంలో మార్కెటింగ్ డైరెక్టర్ తో సమీక్ష నిర్వహించి అధికారుల తీరుపట్ల అసహనాన్ని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా మంత్రి, ఖమ్మం మిర్చి మార్కెట్ లో జరిగిన ధర్నా గురించి ఆరా తీసారు. దీనికి మార్కెటింగ్ డైరెక్టర్, సుమారు 50 వేల బస్తాలు శుక్రవారం ఖమ్మం మార్కెట్ కి రావడం జరిగిందని తెలిపారు. వాటిలో 4 నుంచి 5 శాతం రైతులు తెచ్చిన పంటకి, తేమ, నాణ్యతా ప్రమాణాలు తక్కువ ఉన్న మిర్చికి ధర తక్కువ రావడంతో కొంతమంది రైతులు ఆందోళన చెంది ధర్నా చేయడం జరిగిందని మంత్రికి విన్నవించారు. మార్కెటింగ్ అధికారులు, జిల్లా అధికారులు, పోలీస్ సిబ్బంది సమక్షంలో రైతులతో ధర విషయం గురించి చర్చించి, మార్కెట్ కార్యకలాపాలు యధావిధిగా



కొనసాగించడం జరిగిందని తెలియజేసారు. దీనికి మంత్రివర్యులు ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, రైతులకు మార్కెట్లలో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, అలాగే రైతులకు తగు అవగాహన కల్పించాలని, రైతులకు కావలసిన వసతులు కల్పించాలని, రైతులు తెచ్చే పంటలకు సరైన గిట్టు బాటు ధర వచ్చేటట్లు చూడాలని ఆదేశించారు. శుక్రవారం జరిగిన ధర్నాతో, ఇటువంటి సంఘటనల వల్ల మార్కెట్లలో గందరగోళ వాతావరణం వచ్చే అవకాశాలు ఉన్నాయని, ఇందుకు మార్కెటింగ్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేసుకుంటూ ఎక్కువ మోతాదులో వచ్చే రైతుల పంటలను అంచనా వేసుకొని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని, దీనికి సంబందించి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ డైరెక్టర్ జీ లక్ష్మీబాయి ని మంత్రి ఆదేశించారు.

# అన్నారుగూడెం స్కూల్లో హెచ్ఎంను అడ్డుకోవడం సరైనది కాదు

## స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులు





**తల్లాడ, మార్చి 1 (ప్రజా జ్యోతి న్యూస్):** మేమేవరము హెచ్ఎం సరోజినీని అడ్డుకోలేదు.. ఉద్దేశ పూర్వకంగానే మా పేరు వాడారు.. మరలా ఇటువంటి ఘటనలు పునరావృతమై గ్రామానికి చెడ్డ పేరు తెచ్చి తల్లిదండ్రుల పేరు చెబితే ఊరుకోమని అన్నారుగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. గత మూడు రోజుల క్రితం పది నిమిషాలు ఆలస్యంగా వచ్చిన హెచ్ఎం సరోజినీని బిజెపి తల్లాడ మండల అధ్యక్షులు ఆపతి వెంకటిరామారావు గేటు ముందు గంటసేపు అడ్డుకున్న ఘటనపై శుక్రవారం విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్లో ఖండించారు. గత 17 సంవత్సరాలుగా ఈ స్కూల్లో ఆమె విధులు నిర్వహిస్తున్నారని, ఎప్పుడు ఎటువంటి మచ్చ కూడా లేదన్నారు. పాఠశాలను తీర్చిదిద్దటంలో ముందు ఉండటంతో పాటు జిల్లాలో ఈ పాఠశాలకు మంచి పేరు, ప్రఖ్యాతలతో పాటు అనేక అవార్డులు వచ్చిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. నేను సెలవు పెట్టడానికి వచ్చానని, విద్యార్థుల అటెండెన్స్ ట్యాబ్ తన దగ్గర ఉందని, అది ఇవ్వడానికి మాత్రమే వచ్చానని తెలిపారని చెబుతున్నప్పటికీ ఆయన వినిపించుకోలేదన్నారు. వాటిని పట్టించుకోకుండా ఆయన గేటు లోపలికి వెళ్ళనివ్వకుండా, బయటికి వెళ్లకుండా నియంతలాగా గంటసేపు అలా గేటు ముందు ఉంచటం సరైనది కాదన్నారు. విద్యార్థుల భవిష్యత్ కు బాటలు వేసే ఉపాధ్యాయులపై ఇలా చేయడం సరైనది కాదన్నారు. తన రాజకీయలబ్ధికోసం గేటువద్ద దళిత ఉపాధ్యాయురాలుని గంటసేపు ఆపి ఇలా చేయటం బాధాకరమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆపారని చెబుతున్న ఆయనా.. అక్కడ ఒక్క విద్యార్థి తల్లిదండ్రులు కూడా లేరన్నారు. ఎవరన్నా ఉన్నారని నిరూపిస్తే తాము దేనికైనా సిద్ధమేనని తల్లిదండ్రులు ప్రకటించారు. స్కూల్లో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ద్వారా హెచ్ఎం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని, ఆమెపై తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోమని విద్యార్థుల తల్లిదండ్రులు గట్టిగా హెచ్చరించారు.

### నా దృష్టికి ఎప్పుడూ రాలేదు

**మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత..**

స్కూల్ హెచ్ఎం సరోజిని ఆలస్యంగా వస్తుందని తన దృష్టికి ఎప్పుడు రాలేదని మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత అన్నారు. తాను గత ఐదేళ్లుగా పాఠశాలను సందర్శిస్తూనే ఉన్నానని, ఎప్పుడు ఇటువంటి ఘటనలు ఎదుర్కోలేదన్నారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి లేకపోతే మండలాధికారులు, జిల్లా అధికారులు దృష్టికి తీసుకెళ్లాలి కానీ మహిళా ఉపాధ్యాయురాలు గంటపై అడ్డగించటం సరైనది కాదన్నారు.లి

### సెలవు పెట్టేందుకే స్కూలుకు వచ్చా

**హెచ్ఎం సరోజిని వివరణ**

తాను ఆరోజు సెలవు పెట్టేందుకే ఆలస్యంగా వచ్చానని హెచ్ఎం సరోజిని తెలిపారు. తన దగ్గర అటెండెన్స్ ట్యాబ్ ఉండటంవల్ల అది ఇవ్వడానికి స్కూలుకు వచ్చానన్నారు. గేటు దగ్గరకు వచ్చేసరికి ఆయన అక్కడ ఉండి స్కూల్ లోకి వెళ్ళనివ్వకుండా, బయటకు వెళ్లనివ్వకుండా గంటకు పైగా నిలబెట్టారని తెలిపారు. అన్నారుగూడెం గ్రామం నాకు కన్నతల్లి లాంటిదని కన్నీటి పర్యంతమయ్యారు. దళిత ఉపాధ్యాయురాలనే చులకన భావంతో అలా చేశారని, తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు.

# నిరుద్యోగుల్లో మనోధైర్యం నింపిన ఉపాధ్యాయ నియామక నోటిఫికేషన్

**- మిగిలిపోయిన బ్యాక్ లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి - భర్తీలో విధానం 70:30 అమలుచేయాలి :యంగల అమరయ్య**



బోనకల్,మార్చి 24, ప్రజా జ్యోతి:ఎన్నో ఏళ్లుగా ఉద్యోగాల కోసం వేలాదిమంది నీరుద్యోగులు ఎదురుచూస్తున్న కల, ఉద్యోగాల కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడిన తెలంగాణ నిరుద్యోగుల ఆశలకు అనుగుణంగా ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం మంచి పరిణామం అని తెలంగాణ నిరుద్యోగుల దళిత మేధావుల ఫోరం కౌన్సిల్ సభ్యులు యంగల అమరయ్య అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న మాట ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చెయడం నిరుద్యోగులకు ఊరట నిచ్చిందన్నారు, ప్రభుత్వం గుర్తించిన 25వేల ఉద్యోగాల ఖాళీల భర్తీలో మొదటి విడతగా ఈ నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగుల్లో ఆత్మస్థైర్యం నింపిందని,2002 తర్వాత ఖమ్మం జిల్లాలో జీవో నెంబర్ 3 ఆదివాసీ చట్టం ద్వారా విద్య ఉపాధి అవకాశాల్లోని వాటా కోల్పోయి అనేకమంది డిగ్రీలు, పీజీలు చేసి వయోపరిమితి పెరగడం ద్వారా ఉన్నత విద్యావంతులు సైతం ఉద్యోగ అవకాశాలు లేక కుటుంబ పోషణలో చిన్నాచితక ప్రవేటు ఉద్యోగాలు చేసుకుంటూ ఉపాధిలో భద్రత లేక నిరాశ నిష్పృహాతో బ్రతుకుతున్న తరుణములో కొత్తగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలోని ఇబ్బడి ముబ్బడిగా ఉద్యోగాలు వస్తాయని వేయికళ్లతో ఎదురుచూసిన నిరుద్యోగులకు గత ప్రభుత్వం నిరాశ పరిచిందని, గ్రూప్ 1 లాంటి ఉన్నత గ్రేడ్ పోస్టులు నిర్వహణలో వైఫల్యం చెందిందని,ఎన్నో ఏళ్లుగా మిగిలి ఉన్న బ్యాక్ లాగ్ పోస్టు సైతం భర్తీ చేయలేదని , కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీలో చొరవ తీసుకోవడం ద్వారా నిరుద్యోగులకు మనో ధైర్యాన్ని నింపిందని,నూతనంగా నోటిఫికేషన్లు విడుదల చేయడమే కాకుండా బ్యాక్లాగ్ పోస్టులు భర్తీలో కూడా చొరవ చూపాలని ఆయన అన్నారు, ఉద్యోగాల భర్తీలో 70%:30% విధానాన్ని అమలు పరచాలని,70% పోస్టులను డైరెక్ట్ రిక్రూట్మెంట్ విధానం ద్వారా భర్తీ చేసి 30% ఉద్యోగాలను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయడం మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు.

## టీవీ9 సీఈవో రజనీకాంత్‌ను కలిసిన నారపోగు వెంకట్



**తల్లాడ, మార్చి 1 (ప్రజా జ్యోతి న్యూస్):** ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా టీవీ9 ఛానల్ సీఈవో, సీనియర్ జర్నలిస్టు రజినీకాంత్ ను రాష్ట్ర సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు, ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని గొల్లగూడెం మాజీ సర్పంచ్ నారపోగు వెంకట్ (వెంకటేశ్వర్లు) శుక్రవారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ జర్నలిస్టును కలిసినందుకు సంతోషంగా ఉందన్నారు. తాను కూడా గతంలో జర్నలిజం చేశానని, అందులో భాగంగా పెద్దల నుండి పలు విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు.

## గురుకుల లెక్చరర్ గా కాంపల్లి గోపాలరావు

**తల్లాడ, మార్చి 1 (ప్రజాజ్యోతి న్యూస్):**



గురుకుల జూనియర్ లెక్చరర్ గా తల్లాడ మండలంలోని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంపల్లి గోపాలరావు ఎంపికయ్యారు. పేద కుటుంబంలో పుట్టిన అతను కష్టపడి చదివి ఉద్యోగాన్ని సాధించాడు. తండ్రిని కోల్పోయినా కూడా తల్లి కష్టపడి అతన్ని ఈ స్థాయిలో నిలిపిందని గోపాలరావు తెలిపారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

### కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

### డియల్, జేఎల్,పిజిటి సెలెక్టింగ్ అభ్యర్థి పుష్పలత

బోనకల్, మార్చి 01,ప్రజాజ్యోతి:



ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించింది ఆ యువతి. పట్టుదల,నిరంతర శ్రమ,కృషి ఉంటే ఏదైనా సాధించవచ్చని నిరూపించింది.బోనకల్ మండల పరిధి లోని జానకీపురం గ్రామానికి చెందిన చిలకా పుష్పాలత ఇటీవలే వెలువడిన గురుకుల నియామక ఫలితాల్లో జెఎల్,పీజీటీ,డీఎల్ ఉద్యోగాల్ని సాధించింది.ప్రాథమిక విద్య జడ్పీ హై స్కూల్ జానకీపురంలో చదువగా ఇంటర్ బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తీ చేసింది. డిగ్రీ ఖమ్మంలోని డిఆర్ఎస్ కాలేజీలో లో పూర్తి చేసింది. పీజీ (తెలుగు )ఉస్మానియా యూనివర్సిటీలో పూర్తి చేసింది. పీజీటీ టీజీటీ డిఎల్ సాధించిన చిలక పుష్పలత ప్రజా జ్యోతి తో మాట్లాడుతూ తన తల్లిదండ్రులు చిలక నాగభూషణం,బుజ్జి రైతులు చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసిన తాను అప్పటి నుంచే ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలని నిర్ణయించుకున్ననని, 2018లో ఎస్జిటి పొందలేకపోయానని,అనుకున్న లక్ష్యం కోసం వివాహ అనంతరం కష్టపడి చదివి లక్ష్యం నెరవేరడంతో తన తన భర్త,తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసినట్లు తెలిపింది.కాగా మూడు ఉద్యోగాల్లో డీఎల్ (జూనియర్ లెక్చరర్ ) ఎంచుకోనున్నట్లు ఆమె తెలిపారు.ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన పుష్పలతను గ్రామస్తులు మాజీ సర్పంచ్ చిలకా వెంకటేశ్వర్లు అభినందిస్తున్నారు.

### తపాలా శాఖ ద్వారా ప్రధానమంత్రి

# సూర్యగర్ ముఫ్ బిజిలీ యోజన

**తిరుమలాయపాలెం మార్చి, 1 ప్రజా జ్యోతి :**



ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన లబ్దిదారుల ఎంపిక బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తపాలా శాఖకు అప్పగించిందని ఖమ్మం నార్త్ సబ్ డివిజన్ తపాలా శాఖ అధికారి యర్ర కోటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్కీముతో దేశవ్యాప్తంగా ఇళ్లకు సోలార్ రూఫ్ ప్లాంట్లను 40 శాతం సబ్సిడీతో నిర్మించి ఇచ్చి నెలకు 300 యూనిట్ల వరకు ఉచితంగా సౌరవిద్యుత్తు అందించడమే ఈ పథక ఉద్దేశమన్నారు. రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని తగ్గించడానికి సహజ వనరులను కాపాడడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. ఈ పథకం ద్వారా దేశంలో కోటి ఇండ్ల పైకప్పులపై సోలార్ ప్లేట్లను అమర్చుతారన్నారు. దీంతో సౌర విద్యుత్తు వినియోగం మరింతగా విస్తరించి సామాన్య ప్రజలపై కరెంటు ఛార్జీల భారం తగ్గుతుందన్నారు. ఈ పథకం వల్ల ప్రభుత్వానికి ఏడాదికి రూ.75 వేల కోట్ల విద్యుత్ ఖర్చు ఆదా అవుతుందని, తపాలా శాఖ సిబ్బంది సహకారంతో ఈ పథకంలో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమయింది అన్నారు. ప్రజలు ప్రస్తుత తమ విద్యుత్తు బిల్లు, చర వాణి నెంబర్ తదితర వివరాలను తపాలా సిబ్బందికి అందిస్తే ఆ వివరాలను ఆన్లైన్లో నమోదు చేస్తారన్నారు. పథకానికి అత్యధిక సంఖ్యలోనమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

### కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ప్రకటించిన పే జల్ సర్వేక్షన్‌లో అవార్డును

## దక్కించుకున్న ఖమ్మం నగర పాలక సంస్థ






**ఖమ్మం కార్పొరేషన్ మార్చ్ 1 ప్రజాజ్యోతి** కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ప్రకటించిన పే జల్ సర్వేక్షన్ లో ఖమ్మం నగరపాల సంస్థ అవార్డు దక్కింది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అమృత పట్టణాల పరిశీలనలో నాలుగు నగరాలకు అవార్డు దక్కగా అందరూ ఖమ్మం నికి స్థానం లభించింది నగరంలోని జనాభా ను ఆధారంగా చేసుకొని ప్రజలు కు అందుతున్న మంచినీరు , వ్యర్థ జలాల పునర్ నియోగం( %ఖీూ% )పై నిర్వహించిన సర్వేలో ఖమ్మం నగరపాలక సంస్థకు అవార్డు లభించింది.

**మిషన్ భగీరథ తో ఇంటింటికి నీరు :**

ఖమ్మం నగర పాలక లో గతంలో 30 వేల మంచి నీటి పంపు కలెక్షన్స్ ఉండగా మిషన్ భగీరథ పథకం కింద 45 వేల కలెక్షన్స్ ఇచ్చారు వాటిలో 30 వేల పంపు లకు మీటర్లు ఏర్పాటు చేశారు రోజు విడిచి రోజు మంచినీటి సరఫరా చేస్తున్నప్పటికీ పరిశు భ్రమైన నీటిని రోజు రెండు గంటలకు పాటు అందించడంతో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోయింది. మార్చ్ 5నరాష్ట్రంలో జాతీయ స్థాయిలో నీటి అవార్డులలో భాగంగా ఖమ్మం నగరపాల సంస్థ తోపాటు కరీంనగర్ వరంగల్ గ్రేటర్ హైదరాబాద్ లకు దక్కింది ఈ అవార్డును మార్చే ఐదున న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో ఇవ్వడం జరుగుతుంది.

**లీకేజీలకు మరమ్మత్తులు :**

ఖమ్మం నగర పాలక సంస్థలు కొత్తగా పైపులైన్లు వేసిన నేపథ్యంలో అనేక ప్రాంతాలలో లీకేజీల లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సరఫరా కి ఎటువంటి ఆటంకం లేకుండా చూడడం జరిగినది ఎక్కడైనా పైప్లైన్లు లీకైనచో తక్షణమే వాటిని రిపేర్ చేస్తూ నీటి సరఫరా చేయడం జరుగుతుంది.

**దోహదపడిన అంశాలు :**

ఇంటింటికి మంచి నీటి కలెక్షన్స్ నీటిని శుద్ధి చేయడం సరఫరా చేయడంలో ఎటువంటి అలసత్వం లేకుండా చూడటం నాణ్యత వంటి అంశాలపై అభిప్రాయం సెప్టిక్ ట్యాంకులు శుభ్రత మురుగునీటి శుద్ధి కి చర్యలు వంటి అంశాలు పరిగణలోకి తీసుకోగా అంతే ఎక్కడ నీరు లీకేజ్ అయిన త్వరగా పరిష్కరించి నగరపాలకంలో ఉన్నటువంటి ప్రజలందరికీ పరిశుభ్రమైన నీటిని అందించడం లాంటి అంశాలు దోహదపడ్డాయి.

**అవార్డులు రావడం సంతోషం :**

కార్పొరేషన్: ఖమ్మం నగరపాలక సంస్థకు పే జాల్ సర్వేక్షన్ అవార్డు వచ్చిందని కీ కష్టానికి ప్రతిఫలం దక్కిందని నగర మేయర్ పూనుకొల్లు నీరజ మరియు మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి తెలిపారు ఈ అవార్డు రావడం సంతోషమని అన్నారు.

## ఖమ్మం మిర్చి మార్కెట్‌లో

(మొదటిపేజీ తరువాయి)

అయినా రైతులు శాంతించకుండా గిట్టుబాటు ధర కల్పించాలని అప్పటి వరకు కొనుగోళ్లు నిలిపివేయాలని గేట్లు మూసివేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌లో ప్రస్తుతం మిర్చి కొనుగోళ్లు నిలిచిపోయాయి. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జెండా పాట ధర క్వింటాల్‌కు రూ. 20,800గా ప్రకటించి కేవలం రూ. 14 వేల నుంచి రూ. 16 వేల మధ్యనే వ్యాపారులు కొనుగోలు చేయడంతో రైతులు కోపోద్రిక్తులయ్యారు. ప్రస్తుతం మార్కెట్‌లో ఉద్రిక్తత నెలకొంది. వ్యాపారులతో అదనపు కలెక్టర్ మార్కెట్ శాఖ అధికారులు కొద్దిసేపట్లో చర్చలు జరపనున్నారు.

# మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా జరపాలి

### - దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తాను - కోటిలింగాలలో ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్

**కారేపల్లి, మార్చి1, ప్రజాజ్యోతి:** పురాతన దేవాలయమైన కోటిలింగాల శివాలయాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ అన్నారు. శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని పోలంపల్లి పంచాయతీలో గల పురాతన కోటిలింగాలలోని శివాలయంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెలలో మహాశివరాత్రి సందర్భంగా కోటిలింగాల శివాలయంలో జరిగే శివపార్వతుల కళ్యాణోత్సవం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సింగరేణి అధికారులతో పాటు విద్యుత్ శాఖ ఏఈ విజయ్ కుమార్, తాసిల్దార్ సంపత్ కుమార్, ఎంపీడీవో జి. సురేందర్ తో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు పూర్తి చేయాలన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు స్నానాలు చేసేందుకు బోరు ద్వారా ప్రత్యేక ఏర్పాటు చేసి నీటి సౌకర్యం కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, దేవాలయ చైర్మన్ సిహెచ్ కృష్ణయ్య, దేవాలయ మాజీ



అధ్యక్షులు అలెం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, బానోతు రామమూర్తి, సురేందర్ మానియార్, ధారావత్ భద్రు నాయక్, గుగులోతు బీముడు, బోడ సేట్రామ్, ధారావత్ వినోద్ నాయక్, ఆలయ పూజారి గంధం విజయ్ కుమార్, ఎస్సై ఎన్ రాజారాం తదితరులు పాల్గొన్నారు.

### వినోబా నవోదయ కాలనీ పేదలు ఎదుర్కోంటున్న

# మంచి నీళ్ళు , కరెంట్ సమస్యలు పరిష్కారించాలి

### "హైకోర్టు ఉత్తర్వులు తక్షణమే అమలు జరపాలి :గ్రామీణ పేదల సంఘం డిమాండ్

**ఖమ్మం అర్బన్ మార్చ్ 1 ప్రజాజ్యోతి** నగర పరిధిలోని ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల రెవెన్యూ మౌజాలోని సర్వే నెంబర్ 147,148 , మరియు149 లో గల 62 ఎకరాల 7 కుంటలు భూదాన భూమిలో గత కొన్నేళ్లుగా భూదాన యజ్ఞ బోర్డ్ వారి ఇచ్చిన 100 గజాల ప్రొసీడింగ్స్ ఆదేశాలతో ఇళ్ల స్థలాలపై నివాసం ఉంటున్నాము . వీటి ఆధారంగా హైకోర్టు హైదరాబాదు వారి నుండి మంచినీరు , కరెంటు మరియు రోడ్లు మొదలగు సమస్యలు పరిష్కరించమని ఉత్తర్వులు జారీ చేసిన ఆధారాలతో స్థానిక అధికారులకు కలసి మాకు సౌకర్యాలు కల్పించమని అనేక దపాలుగా వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేదు . అయిన గత ప్రభుత్వ పాలనలో పేద ప్రజలకు ఒరిగిందేం లేదు . అయిన ప్రజలు ఇలాంటి స్థితిలో వినోబా నవోదయ కాలనీలో నీళ్ళు , కరెంట్ లేక నాన అవస్థలు పడుతున్నారు. పిల్లాపాపలతో చీకటిలో భయపడుతూ బ్రతుకుతున్నారు. ప్రభుత్వాలు , అధికారులు ఉన్నవి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల్ని నివారించేందుకు కాదా..! గుక్కెడు నీళ్ళు లేక గొంతు ఎండుతూ , కరెంట్ లేక చీకటిలో బ్రతుకుతున్న నవోదయ కాలనీ ప్రజలను ఆదుకోవాలని ఎన్నో సార్లు వినతి పత్రాలు అందజేసిన పలితం లేదు . రెవెన్యూ వారి రికార్డ్ ఆధారంగా ఉన్నటువంటి 62.07 ఎకరాల భూదాన భూమికి ఖమ్మం అర్బన్ మండలం , రఘునాథ పాలెం రెండు మండలాలకు సంబంధించి ఇరువురి సర్వేయర్లతో ఒక వైపు హద్దులు నిర్ణయించడం జరిగింది . మరొక వైపు హద్దులు తేల్చాలి ఉండి అది తేల్చకుండా రెవెన్యూ వారు కాలయాపన చేస్తున్నారు . నివాసంలో ఉంటున్న పేదలు ఇబ్బందులకు సహించలేని ప్రజలు సహనం కోల్పోయి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంకు ర్యాలీగా వెళ్లి ప్రధాన అధికారి కి మంచి నీళ్ళు , కరెంట్ సమస్యల పరిష్కారం



తక్షణమే అమలు చేయాలని గ్రామీణ పేదల సంఘం జిల్లా శాఖ వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ పడిగ యర్రయ్య , ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓ.పి డి.అర్)రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దండా లింగయ్య , గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ పోలెబోయిన ముత్తయ్య , ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ (ఓ.పి.డి.అర్) జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాణాల లక్ష్మణాచారి , గ్రామీణ పేదల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కల్తీ రామచంద్రయ్య , గ్రామీణ పేదల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ తాళ్లూరి కృష్ణ , ప్రజాతంత్ర విద్యార్థి సంస్థ (డి.యస్.ఓ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కల్తీ లెనిన్ ఇండ్ల స్థలాల కమిటీ అధ్యక్షులు కామ్రేడ్ జంగం రామచంద్రయ్య మరియు నవోదయ కళాకారులచే డప్పుల నృత్యాలతో విప్లవగీతాలు ఆలపించారు . ఈ ప్రదర్శనలో వేలాది ఇండ్ల స్థలాలు లబ్ధిదారులు, పాల్గొని విజయవంతం చేశారు.

## మధిర నియోజకవర్గాన్ని..

(మొదటిపేజీ తరువాయి)

కుటుంబం, గ్రామం, రాష్ట్రం నిలద్రొక్కుకుంటుందని ఆయన తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసినట్లు, ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా, ఎటువంటి లీకులు లేకుండా కట్టుదిట్టంగా చేపట్టుటకు చర్యలు చేపట్టినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర నెలల్లోనే 25 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టి, ఉత్తర్వులు, వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పండగ వాతావరణంలో అందజేసినట్లు ఆయన అన్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు సామాన్య ప్రజలకు ఏ విధంగా మేలు జరుగుతుంది, వారి సమస్యలకు సమాధానం, మార్గం చూపించే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. దుబారా తగ్గించి, ప్రజలకు ఏది అవసరమో వాటిని చేపడతామని ఆయన తెలిపారు. కాంపిటేటివ్ పరీక్షలకు హైదరాబాద్ వెళ్లి, ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, ప్రతి నియోజకవర్గంలో ఒక అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు ఉపముఖ్యమంత్రి అన్నారు. నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్లైన్ ద్వారా తరగతులతో మంచి కోచింగ్ అందిస్తామని ఆయన తెలిపారు. పిల్లల చదువు కోసం ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఏర్పాటుచేస్తామన్నారు. గత 10 సంవత్సరాలుగా నిధుల లేమితో, అర్ధాంతరంగా ఆగిన పనులను సమీక్ష చేసి, వాటన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, అభివృద్ధి పనులకు నిధుల మంజూరు జరుగుతున్నట్లు తెలిపారు. మున్నేరు కరకట్టకు 600 కోట్లు, సీతారామ ఇర్రిగేషన్ ప్రాజెక్టుకు 70 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు ఆయన అన్నారు. జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకొనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, ఏసీపీ తిరుపతి రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ముదిగొండ ఎంపిపి హరిప్రసాద్, పాల్గొన్నారు.

# బీటీ, సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్



**కారేపల్లి, మార్చి1, ప్రజా జ్యోతి :** ప్రజల సంక్షేమ ప్రభుత్వ లక్ష్యము అన్ని వర్గాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ అన్నారు.శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండాలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులు15 లక్షలతో నిర్మించే సిసి రోడ్ పనులకు వైరా శాసనసభ్యులు మాలోతు రామదాస్ నాయక్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం విశ్వనాథపల్లిలో ఎస్ టి ఎస్ డిఎఫ్ నిధులు రెండు కోట్ల 80 లక్షల నిధులతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు హామీలలో నాలుగి టిని అమలు పరిచామన్నారు.మరి కొద్ది రోజులలోనే మరో రెండు సంక్షేమ పథకాలను అమలుపరుస్తామన్నారు. అనంతరం అధికారులతో గ్రామాల్లో సమస్యలుపరిష్కరించేందుకు ప్రణాళిక రూపొందించాలని సూచించారు.గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పలువురి నుండి విజ్ఞాపనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు శకుంతల, జడ్పిటిసి వాంకుడోతూ జగన్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, ఎంపీటీసీలు వడ్డే అజయ్ బాబు,ఆలోతు ఈశ్వరి నందరాజ్, నాయకులు బానోతు రామమూర్తి, తోటకూరి రాంబాబు,వడ్డే నరసయ్య,తలారి చంద్ర ప్రకాష్,బానోత్ దేవులా నాయక్,వాంకుడు గోపాల్ నాయక్,సురేందర్ మానియర్,మేదరి టోనీ, గూగులోతు బీముడు,సూ రపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి,భానోత్ హిరాలాల్,ధరావత్ భద్ర నాయక్,ధారావత్ వినోద్, గడ్డం వెంకటేశ్వర్లు,తోటకూరి శోభారాణి,హలావత్ ఇందిరా జ్యోతి,బోడా సేట్ రామ్,గుగులోతు నాగవేణి,ఎంపీడీవో జి. సురేందర్,తహసిల్దార్ ఎస్. సంపత్ కుమార్,ఏఈ వాసు, విశ్వనాథపల్లి స్పెషల్ ఆఫీసర్ ఎండి హబీబ్,గ్రామ కార్యదర్శి సీమశ్రీ, జి.సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# పనులు పెండింగ్ లేకుండా చూడాలి

**- ఎమ్మెల్యే రాందాస్ నాయక్ - 52మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ**



**కారేపల్లి, మార్చి1, ప్రజా జ్యోతి :**
అధికారులు సమన్వయంతో పనిచేయాలని,ఇప్పటికే పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అప్పాయి గూడెం గ్రామపంచాయతీ రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులను52మంది లబ్ధిదారులకుపంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్లల కళ్యాణానికి తల్లిదండ్రులకు ఆర్థిక చేయూతనిచ్చేందుకే కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాలోతు శకుంతల,జడ్పిటిసి వాంకుడోత్ జగన్,సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్,తాహ సిల్దార్ ఎస్ సంపత్ కుమార్,ఎంపీడీవో జి సురేందర్,ఆర్ ఐ నరసింహారావు,ఎస్సై రాజారాం పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# బీజేపీ విధానాలు దేశానికె ప్రమాదం

**- ఈ నెల 4న, జరిగే సమావేశాన్ని జయప్రదం చేయండి :- నియోజకవర్గ సమావేశంలో పోటు ప్రసాద్**



**ఖమ్మం మార్చి 1 ప్రజాజ్యోతి**
బీజేపీ అనుసరిస్తున్న విధానాలు దేశానికి అత్యంత ప్రమాద కరమని మరోమారు బీజేపీ గెలిస్తే ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకమవుతుంది సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రజలగొంతు నొక్కడంతోపాటు నియంతృత్వ విధానాన్ని కొనసాగిస్తున్నారని ఆయన బీజేపీ తీరు విమర్శించారు. సి.పి.ఐ ఖమ్మం నియోజకవర్గ సమావేశం శుక్రవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో ఎస్.కె.జానిమియా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ 2024 పార్లమెంట్ ఎన్నికలు అత్యంత క్లిష్టపరిస్థితులో జరుగుతున్నాయి. ప్రజాస్వామ్య అనుకూలురుగా ఇండియా కూటమి, ప్రజాస్వామ్య వ్యతిరేక శిబిరంలో బీజేపీ దాని మిత్రపక్షాలున్నాయన్నారు. పదేళ్ళబీజేపీ పాలనలో దేశం ఆర్థికంగా దివాళాతీసింది. కార్పోరేట్ సంస్థల అధిపతులు మాత్రం ప్రపంచ కుబేరుల్లో మొదటి స్థానాలకు ఎగబాకుతున్నారని తెలిపారు. పదేళ్ళ క్రితం నామ మాత్రంగా ఉన్నకొన్ని సంస్థలు మోడీ ప్రోద్భలంతో లక్షల కోట్లు పోగేసుకున్నాయని మొడీ విధానాల కారణంగా పేదలు మరింత పేదలవుతున్నారని ఆర్థిక అంతరాలు ప్రమాదస్థితికి చేరుతున్నాయన్నారు. జాతీయ సంస్థలు అమ్మాకానికి పెట్టి అతి పెద్ద విక్రేతగా మొడీ ప్రపంచ రికార్డు సృష్టించారని ఎద్దేవ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలలో పనిచేస్తున్న లక్షలాది మంది కార్మికులు వీధిన పడ్డారని, నిరుద్యోగం రికార్డు స్థాయిలోనమోదు అవుతుందని దీనికి పరిష్కారం చూపే స్థితిలో పాలక వర్గాలు లేవన్నారు. ప్రస్తుత పరిస్థితులలో వామపక్షాలు, కాంగ్రెస్ దాని మిత్రపక్షాలతో కలిసి పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించాయని కేరళ మినహా దేశవ్యాపితంగా వామపక్షాలు ఇండియా కూటమితో కలిసి పోటీచేస్తాయన్నారు. పార్టీపంథాప్రస్తుత రాజకీయ పరిస్థితిని వివరించేందుకు ఈనెల 4వ తేదీన ఖమ్మం పార్లమెంటరీ స్థాయి జనరల్ బాడ్ సమావేశాన్ని ఖమ్మం ఎం.బి.గార్గెన్స్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి, ఎం.ఎల్.ఎ. కూనంనేని సాంబశివరావు,సి.పి.ఐ సీనియర్నాయకులు పువ్వాడ నాగేశ్వర రావు, సి.పి.ఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడా వెంకటరెడ్డి, సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర కార్యవర్గసభ్యులు బి. అయోధ్య, దండిసురేష్ లుపాల్గొంటా రన్నారు. ఈసమావేశంలో పోటు కళావతి, మేకల శ్రీనివాస రావు, పగడాల మల్లేష్, కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ, పి.మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా నగర్ కాలనీలో చోరీ

**ఆరు తులాల బంగారు ఆభరణాలు అపహరణ**



**ప్రజాజ్యోతి - ఏన్కూర్ :** మండల పరిధిలోని, తూతక లింగన్నపేట, ఇందిరానగర్ కాలనీలో, గురువారం రాత్రి ఆరు తులాల బంగారు ఆభరణాలు చోరీకి గురయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఇందిరానగర్ కాలనీకి చెందిన కట్టా నాగేశ్వరరావు గురువారం రాత్రి తన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో దొంగలు ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న నాలుగు తులాల బంగారు నెక్లెస్, రెండు తులాల బంగారు గాజులను అపహరించారు. ఈ మేరకు కట్టా నాగేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదుతో, ఎస్సై బాదావత్ రవి కేసు నమోదు చేసి, క్లూస్ టీం తో సంఘటనా స్థలానికి వెళ్లి విచారణ జరిపారు.

# అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభ వేడుకలో తుంబూరు దయాకర్ రెడ్డి

**ఖమ్మం మార్చి 1 ప్రజాజ్యోతి**



ఖమ్మం నగరంలోని కస్బా బజార్ లో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ క్లాత్ మార్ట్ ప్రారంభోత్సవ వేడుకను శుక్రవారం నిర్వహించగా.. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం డిప్యూటీ మేయర్ షేక్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్ కమర్తపు మురళి తో కలిసి మాట్లాడారు. ఆధునిక హంగులతో ఏర్పాటైన ఈ క్లాత్ మార్ట్ అనతి కాలంలోనే విశేష జనాదరణ పొందాలని ఆకాంక్షించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త డిజైన్లు ఉండాలని, ధరలు సామాన్యులకు కూడా అందుబాటులో ఉండాలని మార్ట్ నిర్వాహకులకు దయాకర్ రెడ్డి సూచించారు.

# రెండు బృందాలుగా దరఖాస్తుల పరిశీలన

**ప్రజాజ్యోతి,మార్చి 1, ఏన్కూర్ :**




ధరణిలో సవరణల క్రింద చేసుకున్న దరఖాస్తుల పరిశీలనకు రెండు టీంలను ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఈ దరఖాస్తుల పరిశీలన శుక్రవారం నుంచి కాగా, ఈనెల 9వ తేదీ వరకు ఈ పరిశీలన జరగనుంది. ఆర్.ఐ నేతృత్వంలో ఒక టీం, ఎం.ఏ.ఓ నేతృత్వంలో మరో టీం గ్రామాలలో తిరిగి క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.వోలు, పంచాయతీ సెక్రటరీలు పాల్గొంటున్నారు.

# తెలంగాణ భవన్ లో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

**ఖమ్మం మార్చి 1 ప్రజాజ్యోతి.**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు, అసెంబ్లీ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డిలతో కలిసి తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.ఎంపీ రవిచంద్ర మేడిగడ్డ ప్రాజెక్ట్ సందర్శనకు శుక్రవారం ఉదయం బయలుదేరే ముందు రాజ్యసభలో తన సహచర సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, ఖమ్మం జేడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ తదితరులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు.



# ధరణి సమస్యల పరిష్కారం కోసం తాసిల్దార్ కార్యాలయం ప్రత్యేక సమావేశం

**క్షేత్ర స్థాయి పర్యటనలో పాల్గొన్న తహసిల్దార్, గిర్దవర్లు**



**బోనకల్, మార్చి 01,ప్రజాజ్యోతి:**
ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇందుకోసం శుక్రవారం నుంచి ఈ నెల 9 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించనుంది. ఈ క్రమంలో తహసీల్దార్‌కు అధికారాలను దఖలుపరిచింది.శుక్రవారం తాసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్ అధ్యక్షతన ధరణి కమిటీ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించడం జరిగింది.మండల వ్యాప్తంగా 22గ్రామాల్లో గల 324 పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులకు వెంటనే పరిష్కారం చూపాలని ఆ సమావేశం తీర్మానించింది.ఈనెల 9లోగా స్పెషల్ డ్రైవ్లు నిర్వహించి, మండలాల వారీగా దరఖాస్తులను పరిష్కరించాలని ఆయన ఆ కమిటీలకు నిర్దేశించారు. మండల వ్యాప్తంగా గల గ్రామాలకు మూడు బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బృందానికి తహసీల్దార్ లేదా డిప్యూటీ తహసీల్దార్ లేదా రెవెన్యూ ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులు నేతృత్వం వహించనున్నారు.తహసీల్దార్ కార్యాలయాల్లో అందుబాటులో ఉండే రెవెన్యూ సిబ్బంది,అవసరాన్ని బట్టి ఇతర శాఖల సిబ్బందిని ఈ బృందాల్లో నియమించాలని సూచించారు. స్పెషల్ డ్రైవ్‌లలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని తహసిల్దార్ ఆదేశించారు.ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఒక దరఖాస్తును ఆమోదించినా తిరస్కరించినా అందుకు కారణాలను సంభందిత అధికారులు స్పష్టం చేయాల్సి ఉంటుంది.ఈ సమస్యల పరిష్కారం కోసం కాలయాపన లేకుండా అధికారులకు స్పష్టమైన గడువు అంటే తహసీల్దార్ ఏడు రోజులలోగా పూర్తి చేయాలనీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. సమావేశానంతరం ఏర్పాటుచేసిన మూడు కమిటీలు ఆయా గ్రామాల్లో పర్యవేక్షించడం జరిగింది.మండలంలోని బోనకల్ పంచాయతీ పరిధిలో గల ధరణీ సమస్యలనూ పరిష్కరించేందుకు తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, గిరిదవర్ గుగులోత్ లక్ష్మణ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి విస్తీర్ణం తక్కువగా నమదు,పేర్ల సవరణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.మోటమర్రి, రాయన్నపేట గ్రామాల్లో గిరిదవర్ రమా పంచాయతీ కార్యదర్శి జోగారావుతో కలిసి క్షేత్ర పర్యటనలో పాల్గొన్నారు.

## లెక్చరర్ ఉద్యోగం సాధించిన నిషితను అభినందించిన మండల వైద్య అధికారులు

**తల్లాడ, మార్చి 1 (ప్రజా జ్యోతి న్యూస్):**
తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామపంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశ కార్యకర్త కృష్ణకుమారి కుమార్తె నిషిత గురుకుల అధ్యాపకుల నియామకపు ఫలితాల్లో లెక్చలర్ ఉద్యోగం సాధించింది. ఈ సందర్భంగా ఆమెను మండల వైద్యాధికారి రత్న మనోహర్, ఆసుపత్రి వైద్య అధికారులు సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, సి హెచ్ భాస్కర్ ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అదేవిధంగా పలువురు ప్రజాప్రతినిధులు ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా వారికి ఆమె తనకు సహాయ సహకారాలు అందించిన తల్లిదండ్రులకు, ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# విప్లవం కోసం ఐక్యమవుదాం

## ఆర్ఎస్ఎస్ బిజెపి ఫాసిస్ట్ శక్తులను ఓడించడానికి ఐక్యమవుదామని ఖమ్మంలో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా జాతీయ మహాసభలు




**ఖమ్మం మార్చి 1 ప్రజా జ్యోతి**
భారత సమాజ మార్పు కోసం ఎంతో మంది ఎన్నో త్యాగాలు చేశారనీ,అలాగే, కమ్యూనిస్టులు కూడా సమాజం కోసం అనేక త్యాగాలు చేశారనీ,ఏదైతేనేమి కమ్యూనిస్టులమైన మేము, సంక్లిష్ట సమయాలలో మార్క్సిస్ట్ మూల సూత్రాలను గ్రహించడంలోనూ వాటిని నిర్దిష్టంగా అన్వయించడంలోనూ ఇన్నాళ్ళూ విఫలమయ్యామని బాధతో అంగీకరిస్తున్నామని సిపిఐ ఎం ఎల్ రివల్యూషనరీ కేంద్ర కమిటీ కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ అన్నారు.దాని వలన ప్రజా ఉద్యమానికి హాని జరిగిందని ఒప్పుకోక తప్పదన్నారు.అయితే, ఇంత వరకు జరిగిన పొరపాట్లను ఒప్పుకున్నంత మాత్రాన సరిపోదనీ కమ్యూనిస్టుల మధ్య ఉన్న బాధాకరమైన ఈ అనైక్యతను త్రిప్పికొట్టి ఐక్యతను సాధిద్దామన్నారు.సీపీఐ (యం.యల్) ప్రజాపంథా, పీసీసీ సీపీఐ (యం.యల్), సీపీఐ (యం.యల్) ఆర్.ఐలు నిర్దిష్ట పరిస్థితులను, నిర్దిష్ట విశ్లేషణను కనుగొనే ప్రయత్నంలో గ్రహించినదేమంటే, ప్రధానమైన విషయాలలో అంగీకారం ఉంటే ద్వితీయ విషయాలలో అభిప్రాయ బేధాలున్నా, పునరేకీకరణ సాధ్యమనే ఏకాభిప్రాయానికి వచ్చాయన్నారు . కావున, పై మూడు పార్టీలు ఐక్యమై "సీపీఐ (యం.యల్) మాస్లైన్" అనే ఒక క్రొత్త పార్టీగా ఆవిర్భవించిందన్నారు .ఐక్య పార్టీ యొక్క కార్యక్రమానికి సంబంధించిన పత్రం – ప్రపంచీకరణకు గురయిన భారతదేశాన్ని అనేక సామ్రాజ్యవాద శక్తులచే అణచివేయబడిన మరియు దోపిడీకి గురయిన పెట్టుబడిదారీ పూర్వ అవశేషాలతో కూడిన, వెనుకబడిన పెట్టుబడిదారీ దేశంగా పేర్కొందన్నారు పీసీసీ సిపిఐ ఎం ఎల్ కేంద్ర కార్యదర్శి సుభాష్ దేవ్ మాట్లాడుతూ,స్వదేశీ మరియు బూర్జువా ఉత్పత్తి విధానంలో పాతుకు పోయిన బడాబూర్జువా వర్గం ద్వారా సామ్రాజ్యవాదులు వారి అణచివేత దోపిడీ విధానాలను కొనసాగిస్తున్నారన్నారు..అలాగే,బూర్జువాల మనుగడ, అభివృద్ధికి సామ్రాజ్యవాదులతో వారు కలిగివున్న జూనియర్ భాగస్వామ్యం అవసరంగా వుంటుందన్నారు . ఇది వారిని మూలధనం, సాంకేతిక మరియు మార్కెట్ల యొక్క కీలకమైన వెసులుబాటుకు సహాయపడుతుంది. అయితే, సామ్రాజ్యవాదులతో భాగస్వాములుగా ఉన్న ఈ బూర్జువాలు సాధారణ పరిస్థితుల్లో సామ్రాజ్యవాదుల ప్రయోజనాలకి లోబడి ఉంటారన్నారు .సీపీఐ (యం.యల్) మాస్లైన్ స్పష్టంగా గ్రహించినదేమిటంటే 1950 దశకం తరువాత ఎన్నడూ లేని విధంగా ఇండియా అత్యంత క్లిష్టపరిస్థితిని ఎదుర్కొంటున్నది. చాలా ప్రమాదకరమైన మనువాద హిందుత్వ, కార్పోరేట్, ఫాసిస్టు మతతత్వ రాజ్యస్థాపనను ఎదుర్కోవడమే మన తక్షణ కర్తవ్యం. బీజేపీనీ, ఎన్డీఏ ను ఎదుర్కోవడానికి ఫాసిస్టు వ్యతిరేక శక్తులు, ప్రజాస్వామిక శక్తులు ప్రజా ఉద్యమాలను నిర్మించాలన్నారు .సిపిఐ ఎం ఎల్ ప్రజాపంథాతెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ప్రసంగిస్తూ,ఫాసిస్ట్ వ్యతిరేఖ ఉద్యమం లో మనం క్రియాశీలపాత్ర పోషించాలన్నారు. మన దేశం ప్రమాదపు అంచున ఉందనీ,జనవరి 22 2024వ తేదీన అయోధ్యలో రాముని ప్రాణ ప్రతిష్ట పేరున జరిగిన విధానం, క్రమం, తతంగం పూర్తిగా లౌకిక రాజ్య స్ఫూర్తికి భిన్నంగా జరిగిందన్నారు . భారత ప్రధాన మంత్రి స్వయంగా పాల్గొనడంతో పాటు కార్యక్రమ నిర్వహణకు దేశ యంత్రాంగాన్ని ఉపయోగించడం జరిగింది. ఒకవైపు ప్రజాస్వామ్య లౌకిక రాజ్యంపై దాడి, ఇంకోవైపు హిందుత్వ రాజ్య స్థాపన అవకాశాలు మరింత ముందుకు తెస్తున్నారన్నారు . ఈ కార్యక్రమం మొత్తంగా హిందుత్వ మత శక్తుల, కార్పోరేట్ల మధ్య ఉన్న బంధం కూడాస్పష్టంగా మనకు అర్థమవుతున్నదన్నారు . ఒక వైపు బ్రిటీష్ సామ్రాజ్యవాదంతోనూ, ఇంకోవైపు మతోన్మాద ఆర్ఎస్ఎస్ హిందూ మహాసభ, అలాగే ముస్లిం మతోన్మాదాన్ని పెంచిన ముస్లింలీగ్, వారి వారి మత రాజ్యాలను ఏర్పాటు చేసుకొనుటకై ప్రజల్లో పెంచి పోషించిన మతోన్మాద భావజాలాలకు వ్యతిరేకంగా పోరాడుతూ స్వాతంత్ర్యం సాధించుకున్నామన్నారు . ప్రజా పోరాటాల ఫలితంగా వివిధ సంస్కృతుల సమ్మేళనంగా, వైవిధ్య భరితంగా సాగిన గత వందేళ్ళ చరిత్రలో ఇది ఒక చీకటి దినంగా భావించాలన్నారు.మోడీ "సమర్థవంతమైన, అద్భుతమైన ఇండియాను అందించడ మంటే రాముడికి మందిరం కట్టడమే" అనీ, ఆ విధంగానే "ఇండియా ఒక్క ఉదుటన ముందుకు పోతుందని మనం అనుకోవాలన్నారు. కానీ, ఇక్కడ లక్షలాది మంది రాముళ్ళకు, సీతలకు కనీస గృహ వసతుల్లేక ఆరుబయట జీవనం సాగిస్తుంటే మోడీ సమాధానం మాత్రం మౌనమనన్నారు . ఈ రామాలయ నిర్మాణాలు, రాజకీయం కొరకు మాత్రమే. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో రాజకీయ లబ్ది పొందడానికే ఈ తతంగమంతా అని ప్రజలకు తెలుసన్నారు .గత పది సంవత్సరాల మోడీ పరిపాలనంతా నమ్మక ద్రోహమన్నారు .ఎన్నికల వాగ్దానాలన్నింటిని తుంగలో తొక్కిందన్నారు . అంతేకాకుండా ప్రతీ రంగానికి సంబంధించిన ప్రజలపై ఎన్నో రకాల దాడులు చేస్తున్నదన్నారు . ముఖ్యంగా అణగారిన వర్గాల జీవనంపై వారి జీవనోపాధిపై దాడులు చేస్తున్నదన్నారు . ముస్లిం మైనారిటీలపై ఈ దాడులు మరింత తీవ్రంగా ఉన్నాయన్నారు . ప్రధాన మంత్రి "మోడీ పథకాలు" అని ఊదరగొట్టారన్నారు . మొదటిసారిగావిదేశాల్లో మూలుగుతున్న నల్లధనం మనదేశానికి రప్పించి ప్రతి కుటుంబం ఖాతాలో 15 లక్షలు జమ చేస్తామన్నారన్నారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. స్వామినాథన్ కమీషన్ రిపోర్టుననుసరించి వ్యవసాయ ఉత్పత్తులకి కనీస మద్దతు ధర అందిస్తామన్నారు. ఈ నేపథ్యంలో మార్చి మూడు నాలుగు తేదీల్లో ఖమ్మంలో సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథ ఐక్యత మహాసభలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా మార్చి మూడవ తేదీన ఖమ్మంలో పెవిలియన్ గ్రౌండ్లో వేలాది మంది ప్రజలతో గొప్ప బహిరంగ సభను నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. మార్చి 4, 5 తేదీలలో భక్త రామదాసు కళాక్షేత్రంలో ప్రతినిధుల మహాసభ జరుగుతుందని, ఈ మహాసభలో ప్రజా సమస్యల పైన తీర్మానాలు చేయడం జరుగుతుందని తెలిపారు.విలేఖరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కెజీ రామచంద్ర కే రామ చందర్, కే రమ, గోకినే పల్లి వెంకటేశ్వరరావుతదితరులు పాల్గొన్నారు.

## ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌ను ప్రారంభించిన బాలునాయక్



కారేపల్లి, మార్చి1, ప్రజాజ్యోతి: శుచితో రుచిగా వంటలు చేసి వినియోగదారుల మన్ననలు పొందాలని జిల్లా లైవ్ ఇన్చార్జి బానోత్ బాలు నాయక్ అన్నారు.సింగరేణి మండల కేంద్రంలోని కారేపల్లి అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ ఫాస్ట్ ఫుడ్ ,బిర్యాని సెంటర్ ను శుక్రవారం రిబ్బన్ కట్ చేసి బాలు నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రొప్రైటర్ ప్రేమ్ కుమార్ తో మాట్లాడుతూ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కు ఒకసారి వచ్చిన వారు మళ్లీ మళ్లీ రావాలనిపించే విధంగా వంటలు తయారు చేసి కస్టమర్లకు అందించాలన్నారు. నాణ్యతతో ఆహార పదార్థాలు తయారు చేస్తే వినియోగదారులు వారే వస్తారని, అంతా వ్యాపార దృక్పథంతో కాకుండా, సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర దేవాలయ ఛైర్మన్ అడ్డగోడ ఐలయ్య, ఆంగోత్ మత్రునాయక్, ఎస్కే గౌసుద్దీన్, డాక్టర్ బాబులాల్, గుగులోతు భగవాన్లాల్, మాలోత్ శోభన్ బాబు, గుగులోత్ శివ, బొబ్బిలి ఉపేందర్, వాంకుడోత్ రాందాస్, బాలాజీ ,విజయ్, ఆంగోత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు ఉద్యోగాలు సాధించిన గిరిజన విద్యార్థిని



ప్రజాజ్యోతి - ఏన్కూర్ :
ఖమ్మం జిల్లా ,ఏన్కూరు మండలం భగవాన్ నాయక్ తండాకు చెందిన బానోతు సీతారాములు, స్వాతి దంపతుల కుమార్తె స్పందన కు ఒకేసారి మూడు ఉద్యోగాలు వరించాయి. కే.జీ.బీ.వీ పి.జి.టి గా, గురుకుల పి.జి.టి. గా, గురుకుల జే.ఎల్ గా, ఎంపికైంది. స్పందన ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఏన్కూరు లోని ఉషోదయ హై స్కూల్లో చదివింది. ఇంటర్మీడియట్ ఖమ్మంలోని కృష్ణవేణి కళాశాలలో, డిగ్రీ ఖమ్మం ప్రియదర్శిని కళాశాలలో చదివింది. ఎంఎస్సీ ఉస్మానియా యూనివర్సిటీలో చదివింది. ప్రస్తుతం స్పందన చింతకాని మండలం, లచ్చగూడెం, కస్తూరిబా బాలికల విద్యాలయంలో కాంట్రాక్టు టీచర్ గా పని చేస్తున్నారు. చిన్నతనం నుంచే చదువులో తన ప్రతిభను కనబరుస్తూ వచ్చింది. ఈ విషయమై స్పందనను పలకరించగా, తాను మూడు ఉద్యోగాలకు ఎంపిక అయ్యానని, డివల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కూడా జరిగిందని, స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ డి.ఎల్ నోటిఫికేషన్ తర్వాత రిజల్ట్ రావడం వల్ల డెమో క్లాసు కి అనుమతి ఇవ్వలేదన్నారు. ప్రొఫెసర్ కావాలన్నదే తన లక్ష్యమని స్పందన తెలిపింది. మూడు ఉద్యోగాలకు ఎంపికైన స్పందనను గ్రామస్తులు అభినందించారు.

## గురుకుల డిగ్రీ అధ్యాపకునిగా కొలువు సాధించిన సుధీర్



కల్లూరు మార్చ్ 01(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని తాళ్లూరు వెంకటాపురం గ్రామానికి చెందిన మోదుగు ప్రసాద్,రాణమ్మల కుమారుడు మోదుగు సుధీర్ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన గురుకుల ఫలితాలలో పొలిటికల్ సైన్స్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 17వ ర్యాంకు సాధించి డిగ్రీ అధ్యాపకునిగా ఎంపికయ్యాడు. సుదీర్ కాకతీయ యూనివర్సిటీ నుండి డిగ్రీ,ఉస్మానియా యూనివర్సిటీ నుండి పీజీ పూర్తి చేసి జాతీయ స్థాయిలో నిర్వహించే యుజిసి నెట్ అలాగే రాష్ట్రస్థాయిలో నిర్వహించే టి ఎస్ సెట్,ఏపీ సెట్ పరీక్షలలో అర్హత సాధించాడు.ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ తన విజయానికి కారణం తల్లి అని, తండ్రి చిన్న వయసులో చనిపోయిన తల్లి కుటుంబ బాధ్యతలు తీసుకొని ఎన్నో ఆర్థిక ఇబ్బందులు వచ్చిన కూలి పని చేసి కొడుకుని ఉద్యోగం వచ్చేవరకు చదివించింది.సుదీర్ 2012 నుండి 2024 వరకు ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అయ్యే సమయంలో సమాజం నుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నప్పటికి పట్టించుకోకుండా కష్టపడి చదివి కొలువు సాధించి తన తల్లి ఆశయాన్ని కలను నెరవేర్చానన్నాడు. ప్రతి ఒక్కరు ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళితే జీవితం బాగుంటుందని గ్రామ ప్రజలు అతనికి అభినందనలు తెలియజేశారు.

## హామీలలో భాగంగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి

ఖమ్మం, ప్రతినిధి మార్చి 1 ప్రజా జ్యోతి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో భాగంగా ఇటీవల సెక్రటేరియట్ లో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కలు లాంఛనంగా గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఫిబ్రవరి మాసంలో 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగించిన వారికి ఈ మార్చి మాసంలో జీరో బిల్లు చెల్లింపు రానుంది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలోని ముదిగొండ మండల కేంద్రంలో ఇద్దరు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి స్వయంగా జీరో బిల్ తీసి గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు తెలంగాణ ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ గౌతమ్, విద్యుత్ ఎస్ఇ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.ఇక నుంచి 200 యూనిట్ల వరకు కరెంటు బిల్లు చెల్లించాల్సిన పనిలేదు, సంతోషమేనా అని లబ్ధిదారుడు మాలి కృష్ణయ్య భార్య సావిత్రితో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అనగా, చాలా సంతోషమని మాలి సావిత్రి బదులిచ్చారు. 200 యూనిట్ల వరకు విద్యుత్తు వినియోగించే వారు ఈ నెల నుంచి కరెంటు బిల్లు చెల్లించాల్సిన పనిలేదని, కరెంటు శాఖ వారు మీ ఇళ్లకు వచ్చి జీరో బిల్లు అందజేస్తారని ఉపముఖ్యమంత్రి అన్నారు. రూపాయి కూడా చెల్లించాల్సిన పనిలేదు వాళ్లు అడగరు, పథకం ఎలా ఉంది సంతోషమేనా అని డిప్యూటీ సీఎం వేల్పుల ఉషను ప్రశ్నించగా ఆమె సంతోషాన్ని వ్యక్తం చేశారు. కృష్ణయ్య ఇంటికి సమీపంలోనే ఉన్న వేల్పుల సునీల్ ఇంటికి డిప్యూటీ సీఎం అధికారులతో కలిసి వెళ్లారు. సునీల్ భార్య ఉషకు జీరో బిల్ అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, డిఇ రామారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# రూ.500లకే గ్యాస్ సిలెండర్ అందించండి

### -మహిళా సంఘం డిమాండ్




ఖమ్మం మార్చ్ 1 ప్రజా జ్యోతి
మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ. 500లకే గ్యాస్ సిలెండర్ అందించే పథకాన్ని -తెలంగాణ మహిళా సమాఖ్య స్వాగతిస్తుందని అదే సమయంలో తిరిగి బ్యాంకు ఖాతాలో చెల్లింపులు అనే పద్దతిని వ్యతిరేకిస్తుందని మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పోటు కళావతి, కార్యనిర్వాహక అధ్యక్షురాలు తాటి నిర్మల -తెలిపారు. గత ప్రభుత్వాలు సైతం ఇదే పద్దతిని చెప్పి గ్యాస్ సిలెండర్ పై సబ్సిడీ అంటూ మహిళా లోకాన్ని మోసం చేశాయని వారు తెలిపారు. గ్యాస్ కంపెనీలతో మాట్లాడి నేరుగా రూ.500లకే గ్యాస్ సిలెండర్ అందించేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గత అనుభవాల దృష్ట్యా ఖాతాలలో చెల్లింపులను ఎత్తివేయాలన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు రూ.2,500 ప్రతి నెల అందించే ప్రక్రియను వీలైనంత త్వరగా ప్రకటించాలని కళావతి, నిర్మల కోరారు.

# వైభవంగా నడుస్తున్న శ్రీ రాజశ్యామల మహాయాగం

### నేడు మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొననున్న మల్లు నందినివిక్రమార్క



ఎర్రుపాలెం, మార్చి 1, ప్రజాజ్యోతి:
మండలంలోని జమలాపురం గ్రామశివారులో వేజండ్ల సాయి కుమార్ ఆధ్వర్యంలో సకలజనుల సంక్షేమం కోసం తలపెట్టిన శ్రీ రాజశ్యామల మహాయాగం గురువారం ఘనంగా ప్రారంభమైంది. మదుపల్లి సతీష్ శర్మ నేతృత్వంలో 11 మంది ఋత్వికులు మంగళ వాయిద్యములతో గోపూజ, గురు ప్రార్థన, గణపతిపూజ, పుణ్యాహవచనం, దీక్షా దారణతో ఋత్విక్ వరుణ దేవతాహ్వానము నిర్వహించారు. సర్వతోమండల మండప పూజ, నీరాజనం సమర్పించారు. సాయంకాలం సమయంలో అగ్ని ప్రతిష్టాపన, యాగశాల ప్రవేశం అత్యంత భక్తి శ్రద్ధలతో నవ శ్యామల హోమాలతో రాజశ్యామల హోమము ప్రారంభించారు. శుక్రవారం శ్రీ రాజేష్ శ్యామల హోమం నీరాజనం, శనివారం రాజశ్యామల హోమం, మహా పూర్ణాహుతి నీరాజనం కార్యక్రమం పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క, నిర్వాహకుడు వేజండ్ల సాయి మాట్లాడుతూ మగ మాసంలో నిర్వహించే శ్రీ రాజశ్యామల పూజలు హోమాలు అత్యంత శక్తివంతమైన ఫలితాలను అందిస్తామని, మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, పాడి పంటలతో తులతూగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రయంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, మాజీ ఎంపీటీసీ కృష్ణార్జున రాజు, పెగళ్ళ పాడు మాజీ సర్పంచ్ సగుర్తి నారాయణ, బుర్ర నారాయణ, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు దేవరకొండ రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీను, గుడిటి బాబురావు, దేవరకొండ వెంకటరత్నం పలుగ్రామాల భక్తులు పాల్గొన్నారు.

## తాళ్లూరు గ్రామంలో సీసీ రోడ్లను ప్రారంభించిన తోటకూర శేషగిరిరావు




కల్లూరు మార్చి 01(ప్రజా జ్యోతి) :
మండల పరిధిలోని తాళ్లూరు గ్రామంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు,తుమ్మల,పొంగులేటి ఆదేశాలమేరకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ విజయ్ కుమార్ సారథ్యంలో మాజీ గ్రామ సర్పంచ్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు కృషితో ఎస్ డి ఎఫ్ నిదుల ద్వారా సుమారుగా రూ.15 లక్షల వ్యయంతో సీ సీ రోడ్లను ఆయన ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కానీ పనులు కాంగ్రెస్ పాలన లో చేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి రాజకీయాలతో సంబంధం లేకుండా,అందరిని కలుపుకొని,అందరి సమస్యలు పైనే పోరాటం చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్,తోటకూర శేషగిరిరావు,ప్రధాన అనుచరులు, రాజులపాటి రామకృష్ణ,నాయుడు గోపి,సీ పీ యం పార్టీ నాయకులు ముదిగొండ్ల అంజయ్య, నాయుడు చంద్రరావు,వంగల కృష్ణయ్య, వంగల ముత్యాలు,నాయుడు ఎర్ర కృష్ణయ్య,రాజులపాటి వెంకటేశ్వర్లు, అచ్యుతరావు, రాజులపాటి బసవయ్య, రాజులపాటి లాలయ్య,వంగల నారాయణ, మాధవరావు, రాంబాబు, హనుమంత రావు,నాయుడు వెంకటకృష్ణ,రాంబాబు, రామిశెట్టి కృష్ణయ్య, వెంకటకృష్ణ, నాయుడు పెద్ద చంద్రరావు అనుభోతు జానకి రాములు,రుద్రాక్ష వెంకటేశ్వర్లు, నాగ,కొనకాల రాంబాబు,రేసు నగేష్ ,నాయుడు ప్రసాదు మురళీ,నారాయణ, నాయుడు నాగరాజు,చిన్న కృష్ణయ్య, శ్రీను,మరీదు వెంకటేశ్వరరావు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రస్మా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మహ్మద్ ఎర్షాద్ అహ్మద్

**కూసుమంచి మార్చి 01 ప్రజా జ్యోతి**



తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్ మెంట్ అసోసియేషన్ (ట్రస్మా ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ ఎన్నికైనారు. జిల్లాలో పలు హోదాల్లో పనిచేశారు. 2016 నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా కొనసాగుతున్నారు. హైదరాబాద్ లోని ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లోని రామిరెడ్డి కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నికవడంపై జిల్లాలోని పలు పాఠశాలల యాజమాన్యాల బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గుర్రం కాంతారావు, కార్యదర్శి నాయుడు వెంకటేశ్వర్లు, కోశాధికారి నసరయ్య, డివిజన్ అధ్యక్షుడు శివకృష్ణ, కార్యదర్శి బానోత్ శ్రీనివాస్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ జిల్లాలో ట్రస్మా బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను జిల్లా, రాష్ట్ర నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలుతెలిపారు.

## రేపు ఉభయ జిల్లాల్లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన

**ఖమ్మం ప్రతినిధి మార్చి 1 ప్రజా జ్యోతి**



కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శనివారం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పర్యటించను న్నారు. పాలేరు, ఖమ్మం నియోజక వర్గాల్లో పలు శుభకార్యాలకు హాజరవుతారు. కొత్తగూడెంలో మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జరిగే చుంచుపల్లి, సుజాతనగర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావే శంలో మాట్లాడుతారు. కొత్తగూడెంలోని సూర్య ప్యాలెస్ హోటల్లో.. మహిళల అత్యాధునిక వైద్య చికిత్స ఇంటర్నేషనల్ వర్క్ షాప్ లో పాల్గొంటారు. ఈ మేరకు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పొంగులేటి అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయా కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

### సూరంపల్లి రామారావు ని పరామర్శించిన

## ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

**కొణిజర్ల మార్చి 01 ప్రజా జ్యోతి**



కాంగ్రెస్ పార్టీ నాయకులు కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు పై గురువారం తెల్లవారుజామున కత్తితో దాడి జరిగింది. ఈ దాడిలో రామారావు తీవ్ర గాయాలు కావడంతో ఖమ్మం లో కిమ్స్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నారు.కిమ్స్ హాస్పిటల్ నందు వారిని పరామర్శించి డాక్టర్ ని రామారావు ఆరోగ్య విషయాలు గురించి అడిగి తెలుసుకున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ . ఎమ్మెల్యే తో పాటు వైరా నియోజకవర్గం పీసీసీ సభ్యులు కొణిజర్ల మండలం కాంగ్రెస్ అధ్యక్షులు వడ్డే నారాయణ రావు,వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు,కొణిజర్ల ఎంపీపీ గొను మధు,చెరుకూరి కిరణ్, కొనకంచి మోసే,తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**- 200 యూనిట్ లోపు ప్రజలకు ఉచిత విద్యుత్ - రూ 500కే గ్యాస్ సిలిండర్**

**- మండలంలో పలు గ్రామాల్లో లింకు రహదారులకు బిటి రోడ్లకు శంకుస్థాపన చేసిన భట్టి**





**ముదిగొండ మార్చి 01(ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రజలకు 200 లోపు యూనిట్లకు ఉచిత విద్యుత్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. మండలంలోని సితారాంపురం,కట్టకూరు,మేడేపల్లి గోకినేపల్లి గ్రామాల్లో పర్యటించి లింకు రహదారుల తారా రోడ్డు నిర్మాణానికి రూ 11.25 కోట్లతో శుక్రవారం ఆయన లాంచనీయంగా శంకుస్థాపన చేశారు.అనంతరం సితారాంపురం,గోకినేపల్లి గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడుతూ మధిర నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి చర్యలు చేపడుతామని,రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మధిరను తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు.ప్రజలు కోరుకున్న ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ సమన్యాయం జరిగేందుకు కృషి చేస్తామన్నారు.ప్రజలకు మంచి పాలన అందించి పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా పాలన ఉంటదన్నారు.శంఖుస్థాపన చేసిన వెంటనే రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రోడ్లను నాణ్యతపరంగా రాజీపడే ప్రసక్తే లేదన్నారు గ్రామస్థులు పనుల పరిశీలనతోపాటు,అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీల,అమలుకు మాట ఇచ్చినట్లు,ఇచ్చిన మాట ప్రకారం అమలు చేసి తీరుతామన్నారు.ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే రెండు హామీలు అమలు చేశామని టిఎస్ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం,రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద రూ.10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందే చేస్తుందని,చేసేదే ప్రజలకు చెప్తామని భట్టి చెప్పారు.రూ 500లకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం,గృహజ్యోతి అమలుకు స్వీకారం చుట్టేమన్నారు.అంగన్వాడీ ఆయా,ఆశ,మధ్యాహ్న భోజనం కార్మికులకు కొన్ని నెలలుగా వేతనాలు సక్రమంగా అందటం లేదని,ఇకనుండి ప్రతినెలా వేతనం అందిస్తామని ఆయన అన్నారు. స్వయం సహాయక మహిళా సంఘాలకు గత 10 సంవత్సరాలుగా, వడ్డీ లేని రుణాలు లేవని,ప్రభుత్వం ఏర్పడిన డిసెంబర్ 7 నుండే వడ్డీ లేని రుణాలు అందజేయుటకు చర్యలు చేపడుతామన్నారు.వడ్డీ లేని రుణాలతో,మహిళలు ఆర్థికంగా బలపడతారని, దీంతో కుటుంబం,గ్రామం,రాష్ట్రం అభివృద్ధి పదంలో పయనిస్తుందన్నారు.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ను ప్రక్షాళన చేసినట్లు,ఉద్యోగ నియామకాలు పారదర్శకంగా,ఎటువంటి లీకులు లేకుండా కట్టుదిట్టంగా చేపట్టుటకు చర్యలు తీసుకుంటామన్నారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండున్నర నెలల్లోనే 25 వేల ఉద్యోగ నియామకాలు చేపట్టి,ఉత్తర్వులు ఇచ్చి,ఉద్యోగం పొందిన కుటుంబసభ్యుల సమక్షంలో సంతోషంగా నియామకాల పత్రాలు అందజేసినట్లు ఆయన చెప్పారు.బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు సామాన్య ప్రజలకు,వివిధంగా మేలు జరిగేలా,వారి సమస్యలకు సమాధానం మార్గం చూపించే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు.దుబారా ఖర్చు తగ్గించి,ప్రజలకు ఏది అవసరమో వాటిని చేపడతామని ఆయన తెలిపారు.కాంపిటేటివ్ పరీక్షలకు హైదరాబాద్ వెళ్లి,ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా,రాష్ట్రంలో 119 నియోజకవర్గంలో ఒక అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను త్వరలో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.నిష్ణాతులైన అధ్యాపకులచే ఆన్లైన్ ద్వారా తరగతులతో మంచి కోచింగ్ అందిస్తామని ఆయన తెలిపారు.పిల్లల చదువు కోసం ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ను ఏర్పాటు చేస్తామన్నారు.గత 10 సంవత్సరాలుగా నిధుల లేమితో,అర్థాంతరంగా ఆగిన పనులను సమీక్ష చేసి,వాటన్నిటినీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి పనులకు నిధుల మంజూరు జరుగుతున్నట్లు తెలిపారు.ఖమ్మం మున్నేరు కరకట్టకు రూ 600 కోట్లు,సితారామ ఇర్రిగేషన్ ప్రాజెక్టుకు రూ 70 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు ఆయన చెప్పారు.జిల్లాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు.ఈకార్యక్రమంలో టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు.మాజి ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,పిఆర్ ఎస్ఈ చంద్రమౌళి, ఆర్అండ్బి ఎస్ఈ శ్యామ్ ప్రసాద్,జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ,జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్,కాంగ్రెస్ పార్టీ మధిర నియోజకవర్గ బిబ్లాక్ అధ్యక్షులు కందిమల్ల వీరబాబు,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్,ఖమ్మం రూరల్ ఏసిపి బి తిరుపతిరెడ్డి మిషన్ భగీరథ ఇఇలు పుష్పలత,వాణిశ్రీ,పిఆర్ ఇఇ వెంకటరెడ్డి,ఎంపిపి సామినేని హరిప్రసాద్, ఎంపిడిఓ శ్రీధర్ స్వామి,తహశీల్దార్ ఎర్రపాటి రామారావు,జెడ్పిటిసి సభ్యురాలు పసుపులేటి దుర్గ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు,ప్రధాన కార్యదర్శి పందిరి అంజయ్య, వల్లభి,పెద్దమండవ ఎంపిటిసి సభ్యులు బిచ్చాల బిక్షం,కుక్కల వెంగలరావు,నాయకులు మల్లెల అజయ్,సిహెచ్ ఎల్లయ్య,మహమ్మద్ అజ్గర్ చిన్నప%శీ%గు శివ,రజనీకాంత్,రాయబారపు శంకర్, ముత్తారం గ్రామ మాజి సర్పంచ్ తాళ్ల నాగయ్య, వివిధ శాఖల అధికారులు,వివిధ గ్రామాల పార్టీ కార్యకర్తలు,పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



